పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం

మహబూబాబాద్ అర్బన్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించడంలో పీఆర్టీయూ ముందంజలో ఉందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సంకా బద్రీనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని కంకర బోర్డు ప్రభుత్వ బాలుర పాఠశాలలో శుక్రవారం పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంకా బద్రీనారాయణ సంఘం జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్‌రెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకట్‌రెడ్డి, రామోజీ నాయక్, బాధ్యులు మురళీధర్‌స్వామి, హల్యానాయక్, ఉమాదేవి, గీత, గాయత్రీ, కనకయ్య, శ్యామలదేవి, అలీ, ప్రవీణ్, వెంకన్న, శంకర్, అశోక్ పాల్గొన్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఉపాధ్యాయులు కొత్త జగన్మోహన్‌రెడ్డి, విజయ సుశీల, మడుపు రవిందర్, రాయలి కోటేశ్వర్, శ్రీహరి, మల్లయ్య, ఓదేలును సన్మానించారు. మండల అధ్యక్షుడు భీరం జనార్దన్‌రెడ్డి సంఘం పతాకాన్ని ఆవిష్కరించాడు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు రాపోలు యాకయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు నరేందర్, రాష్ట్ర కార్యదర్శి కక్కెర్ల రవీందర్, కుర్న హరినాథ్, మండల ఉపాధ్యక్షుడు ఉమేశ్వర్, వీరభద్రం పాల్గొన్నారు.

పెద్దవంగర: మండల కేంద్రంలోని ఎంఆర్సీ కార్యాలయంలో రిటైర్డ్ గెజిటెడ్ హెచ్‌ఎం వేముల సత్యనారాయణను ఘనంగా సన్మాంచారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, రమేష్ కుమార్, రాష్ట్ర, జిల్లా బాధ్యులు సోమయ్య, ప్రభాకర్‌రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

బయ్యారం: పీఆర్టీయూ ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బయ్యారం పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంను ఉద్దేశించి పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యుద్దనపూడి గాయత్రి మాట్లాడారు. మండల అధ్యక్షుడు రవి, నాయకులు మోహన్, పల్లవి, అరుణాదేవి పాల్గొన్నారు.

మరిపెడ: మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కీసర రమేష్‌రెడ్డి, మండల కార్యదర్శి లింగాల మహేష్‌గౌడ్, అనంతరావు, లింగన్న, రాంమోహన్, వెంకన్న, ప్రేమ్‌సాగర్ పాల్గొన్నారు.

కురవి: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో సంఘం మండల అధ్యక్షుడు సూరం భాస్కర్ సంఘం జెండా ఎగురవేశారు. విశ్రాంత ఉపాధ్యాయుడు రూపురెడ్డి వెంకటరెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నిమ్మ వెంకటేశ్వర్లు, మధుసూదన్‌రెడ్డి, శ్యామలాదేవి, నిరంజన్‌రెడ్డి, వెంకటేష్, మాధవాచారి, శివప్రసాద్, విజయ్, హెచ్‌ఎంలు వాహిద్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

డోర్నకల్: స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు వెంపటి సీతారాములు సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు ఆంగోత్ లక్ష్మా, రుక్మేందర్‌రావు, పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు కృష్ణారెడ్డి, సీహెచ్ శ్రీధర్, నాగేశ్వర్‌రావు, ప్రభుదాస్, రమేష్ పాల్గొన్నారు.

తొర్రూరు: ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ సంఘం ఎల్లవేళలా అండగా నిలుస్తుందని సంఘ మండల అధ్యక్షుడు జినుగ విష్ణువ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పులి ముత్తిలింగంలు తెలిపారు. విశ్రాంత ఉపాధ్యాయులు ఇట్టె సోమిరెడ్డి, కొల్లావజ్ఝల రాధాకృష్ణలను సత్కరించారు. కార్యక్రమంలో ప్రతినిధులు వేణుమాధవ్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, ప్రభాకర్, వెంకటకరుణాకర్‌రెడ్డి, లింగమూర్తి, వెంకన్న పాల్గొన్నారు.

గూడూరు: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో సంఘం జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రతినిధులు మండల శాఖ అధ్యక్షుడు ఊక లక్ష్మయ్య, నోడల్ ఆఫీసర్ చీర భిక్షపతి, మండల వెంకటేశ్వర్లు, చింత బాలయ్య, రవికుమార్, మంగీలాల్ పాల్గొన్నారు.


మహబూబాబాద్ అర్బన్: మాట్లాడుతున్న బద్రీనారాయణ


పెద్దవంగర: జెండా ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి


తొర్రూరు: విశ్రాంత ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సంఘం నాయకులు


డోర్నకల్: జెండా ఆవిష్కరిస్తున్న సీతారాములు


కురవి: జెండా ఎగురవేస్తున్న భాస్కర్


కేసముద్రం: ఉపాధ్యాయులకు సన్మానం..

టోల్‌ప్లాజా నిర్మాణం ఆపాలి

నెల్లికుదురు: టోల్ ప్లాజా నిర్మాణం చేపట్టొద్దని రైతులు సర్వేను అడ్డుకున్న సంఘటన మండలంలోని వావిలాల గ్రామ శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. బాధిత రైతులు వేణుగోపాల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, జంపయ్య తెలిపిన వివరాల ప్రకారం.. సాగు భూములే జీవనాధారంగా బతుకుతున్నామన్నారు. టోల్‌ప్లాజాతో భూములు కోల్పోతే రోడ్డున పడి తమ కుటుంబాలు ఆగమైపోతయాని ఆవేదన వ్యక్తం చేశారు.

క్రీడల్లో ప్రతిభ చాటాలి

మహబూబాబాద్ అర్బన్: సాఫ్ట్‌బాల్ పోటీల్లో మానుకోట క్రీడాకారులు ప్రతిభ చాటాలని సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సంజీవరావు అన్నారు. సాఫ్ట్‌బాల్ జిల్లాస్థాయిలో ఎంపికైన క్రీడాకారులు శుక్రవారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి ఎంపికలకు వెళ్లారు. చెక్కల నరేష క్రీడాకారులకు టీషర్ట్సను బహూకరించాడు. కార్యక్రమంలో సంఘం సెక్రటరీ ప్రేమ్‌కుమార్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఉపాధి కల్పించడం అభినందనీయం

తొర్రూరు రూరల్: గ్రామీణ ప్రాంతానికి చెందిన యువతులు, మహిళలకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల వారి ఆధ్వర్యంలో ఉపాధి కల్పించడం అభినందనీయమని ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ డాక్టర్ ఎస్.మాల, కె.మికె అన్నారు. శుక్రవారం మండలంలోని నాంచారీమడూరు రైతువేదికలో కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త కిశోర్‌కుమార్, సంస్థ ప్రతినిధులు సృజన, జమున, సంజీవ్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

టీశాట్‌లో బోధించిన గిరిజన విద్యార్థిని



మహబూబాబాద్ అర్బన్ : టీశాట్ ఆధ్వర్యాన ఇటీవల నిర్వహించిన సూపర్ స్టూడెంట్స్ ప్రోగ్రాంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల, కళాశాలకు చెందిన బాలికలు పాఠాలు బోధించారని కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతిలక్ష్మి శుక్రవారం తెలిపారు. కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న వి.సుజాత ఇంటర్ ఫిజిక్స్‌లో జియో స్టేషనరీ శాటిలైట్ విధానం గురించి బోధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిందన్నారు. ఫిజిక్స్ అధ్యాపకురాలు సుష్మను, విద్యార్థి సుజాతను రాష్ట్ర గిరిజన గురుకుల, ట్రైబల్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ సీతాలక్ష్మి, డిప్యూటీ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి అభినందించి నగదు బహుమతి అందించారు.

చెక్కు అందజేత



గూడూరు: మండల కేంద్రంలోని మట్టివాడ నవీన్ అనే యువకుడు కుటుంబ ఆర్థిక పరిస్థితులు తట్టుకోలేక మృతిచెందిన విషయం తెలిసిందే. శుక్రవారం మండల ఫొటోగ్రాఫర్ అండ్ వీడియో గ్రఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.1లక్ష 60వేల చెక్కును మృతుడి తండ్రి శ్రీనివాస్‌కు అందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కె.హుస్సేన్, బాలచందర్, జిల్లా అధ్యక్షుడు నీలం రమేష్, వెంకన్న, మండల అధ్యక్షుడు లక్ష్మణ్, శ్రీరాం, వెంకట్, ప్రభాకర్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

మహబూబాబాద్: వేసవి కాలంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం తాగునీటి సరఫరాకు సంబంధించిన వేసవి కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. వేసవి కాలంను దృష్టిలో పెట్టుకుని ముందస్తుగా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. లీకేజీలు లేకుండా నీరు వృథా జరుగకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. సమీక్షలో కమిషనర్ ప్రసన్నరాణి, డీఈ సీహెచ్ ఉపేందర్, ఏఈ సురేష్ పాల్గొన్నారు.

శాతవాహన, ఇంటర్‌సిటీకి హాల్టింగ్ ఇవ్వాలి



గార్ల: గార్ల రైల్వేస్టేషన్‌లో శాతవాహన, ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదల చేయాలని కోరుతూ శుక్రవారం రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌కు వినతిపత్రం అందజేశారు. గార్ల రైల్వేస్టేషన్‌కు ప్రతీఏటా సుమారు రూ.2కోట్లు ఆదాయం వస్తున్నందున ప్రయాణికుల సౌకర్యార్థం స్టేషన్‌లో డిస్‌ప్లే బోర్డులు, తాగునీరు, వెయిటింగ్ హాలు, స్టేషన్‌ను ఆధునీకరించి, ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదల చేయాలని మంత్రిని కోరారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, రైల్వేబోర్డు సభ్యులు గుర్రం రాము, తదితరులు ఉన్నారు.

టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా హరినాయక్



గార్ల: తెలంగాణ గిరిజన సంఘం (టీజేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలానికి చెందిన భూక్యా హరినాయక్ ఎన్నికయ్యాడు.

జీజేహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడిగా సమ్మయ్య గౌడ్



పెద్దవంగర: గౌడ జనహక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడిగా గంట్లకుంట గ్రామానికి చెందిన ఎరుకలి సమ్మయ్య గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. శుక్రవారం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమ్మగాని పరమేష్ గౌడ్, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్మెట శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు.

ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్తా..

డోర్నకల్: పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్‌పాషా తెలిపారు. మండలంలోని బొడ్రాయితండా ఎంపీపీఎస్ఎస్ పాఠశాలలో శుక్రవారం భోజన విరామ సమయంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సంఘం నాయకులు వెంకటప్పయ్య, శివప్రసాద్, కాసు మారెడ్డి, సత్యనారాయణ, కృష్ణ, బుచ్చయ్య పాల్గొన్నారు.

అసంక్రమిత వ్యాధుల ఆన్‌లైన్ తప్పనిసరి

నెహ్రూసెంటర్: అసంక్రమిత వ్యాధుల ఆన్‌లైన్ నమోదును తప్పనిసరిగా చేపట్టాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ అంబరీష అన్నారు. జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో అసంక్రమిత వ్యాధులకు సంబంధించిన ఆన్‌లైన్ నమోదుపై ఏఎన్‌ఎం, ఎంహెచ్‌పీలకు శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ డాక్టర్ అంబరీష మాట్లాడుతూ 30 సంవత్సరాలకు పైబడిన వారందరికి బీపీ, షుగర్, హైపర్ టెన్షన్‌పై పరీక్షలు నిర్వహించాలని, వెంటనే ఆన్‌లైన్ చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలన్నారు. డబ్ల్యూహెచ్‌ఓ కన్సల్టెంట్ డాక్టర్ సురేష్ శిక్షణ ఇవ్వగా ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎ.నాగేశ్వర్‌రావు, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ శ్రవణ్‌కుమార్, డిప్యూటీ డెమో కె.ప్రసాద్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ కేవీ రాజు, పురుషోత్తం, గీత, డీపీఓ రుక్ముద్దీన్, రమేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ అంబరీష

జయప్రదం చేయండి

నెహ్రూసెంటర్: దేశంలో పీడిత ప్రజల ఐక్యతే లక్ష్యంగా ఖమ్మం జిల్లాలో మార్చి 3, 4, 5 తేదీల్లో జరిగే విప్లవ పార్టీల మహాసభలను జయప్రదం చేయాలని ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో విప్లవ పార్టీల యూనిటీ మహాసభల వాల్‌పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రవి, సూర్యం, వెంకటేశ్వర్లు, సత్యం పాల్గొన్నారు.

'గృహజ్యోతి' వివరాల సేకరణ

బయ్యారం: గృహజ్యోతి పథకానికి సంబంధించి వినియోగదారుల నుంచి విద్యుత్ అధికారులు బయ్యారంలో శుక్రవారం వివరాలు సేకరించారు. విద్యుత్‌శాఖ ఏఈ సుమన్, సబ్ ఇంజనీర్ సందీప్‌లు ఇంటింటికి వెళ్లి ఆధార్, రేషన్‌కార్డు, సెల్ నంబర్లు సేకరించారు.

నులిపురుగుల నిర్మూలనపై సదస్సు

తొర్రూరు: పిల్లల ఎదుగుదలపై ప్రభావం చూపుతున్న నులిపురుగుల నివారణే ధ్యేయంగా అందరూ కృషి చేయాలని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈనెల 20న నిర్వహించే నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో వైద్యాధికారులు మీరాజ్, నిరంజనీ జకోటియా, జ్వలిత, ప్రియాంక, ఏసీడీపీఓ ఇందిర తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ: జాతీయ నులిపురుగుల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి మానస మండలంలోని ఉపాధ్యాయులు, ఏఎన్‌ఎం, ఆశ, అంగన్‌వాడీ టీచర్లకు ఈనెల 20న జరిగే కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 19 సంవత్సరాలు నిండిన పిల్లలకు అల్బెండజోలు మాత్రలు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. ఈ సదస్సులో ఉపాధ్యాయులు, హెల్త్ సూపర్‌వైజర్లు కృష్ణ, వెంకటేశ్వర్లు, సుదర్శన్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.


తొర్రూరు: మాట్లాడుతున్న ఎంపీపీ అంజయ్య

'పీవీ'కి భారతరత్న ప్రకటనపై హర్షం


మహబూబాబాద్ అర్బన్: మాట్లాడుతున్న సీతయ్య

మహబూబాబాద్ అర్బన్: భారత దేశం క్లిష్ట పరిస్థితిలో ఉన్న సమయంలో దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి అనేక ఆర్థిక సంస్కరణలు చేసిన ఘనుడు పీవీ నర్సింహారావు అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యాప సీతయ్య అన్నారు. మాజీ పీవీ నర్సింహారావుకు భారత రత్న ప్రకటించినందుకు బీజేపీ మానుకోట జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్‌లో సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు భద్రయ్య, మురళి, ఇందు భారతి, రమేష్, మహేష్, నరేష్, నాగరాజు, రాము, మల్లం యశ్వంత్, మునీందర్ పాల్గొన్నారు.

కురవి: భారతదేశ మాజీ ప్రధాన మంత్రి, తెలంగాణ ముద్దుబిడ్డ, బహుభాషా కోవిదుడు పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అత్యున్నత పురస్కారం ఇవ్వడంపై కురవి ఎంపీపీ గుగులోత్ పద్మావతి రవినాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

సంక్షిప్త సమాచారం

కాంట్రాక్ట్ ఉద్యోగుల నిరసన

గూడూరు: మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లో పనిచేస్తున్న తెలంగాణ మెడికల్ అండ్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులు శుక్రవారం ఆస్పత్రి ఎదుట నిరసన తెలిపారు. ఈసందర్భంగా సంఘం నాయకులు సాంబయ్య, వీరన్న, సునీత, సరోజన మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారం ఏజెన్సీ ద్వారా నియమితులైన తమకు కొన్ని నెలలుగా నెలసరి జీతాలు చెల్లించడం లేదన్నారు.

సునీల్‌నాయక్ కుటుంబాన్ని ఆదుకోవాలి

గూడూరు: తెలంగాణ ఉద్యమకారుడు బోడ సునీల్‌నాయక్ కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పోరిక ఈశ్వర్‌సింగ్‌నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు నవీన్‌నాయక్ డిమాండ్ చేశారు. మండలంలోని గుండెంగ శివారు సోమ్లాతండాలో శుక్రవారం సునీల్‌నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. గత తెలంగాణ ప్రభుత్వం అమరుల కుటుంబానికి ఒక ఉద్యోగంతోపాటు ఇల్లు, ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇచ్చిందన్నారు.

ఇసుక లారీల పట్టివేత

బయ్యారం: ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు లారీలను శుక్రవారం బయ్యారం పోలీసులు పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.. భద్రాచలం నుంచి మహబూబాబాద్ వైపునకు వెళ్తున్న ఇసుకలారీలను బయ్యారంలో తనిఖీలు నిర్వహించగా అనుమతి పత్రాలు లేకపోవడంతో స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఉపేందర్ తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

డోర్నకల్: స్థానిక అంబేడ్కర్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్ ఎస్‌కె బాబు శుక్రవారం పరిశీలించాడు. సూపర్‌వైజర్ నీరజారాణితో కలిసి అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారులు, గర్భిణులు, బాలింతల వివరాలు, వారికి అందుతున్న సేవల గురించి చర్చించారు. అంగన్‌వాడీ కార్యకర్త సరోజన పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

కురవి: మండల కేంద్రంలోని నాగార్జున ప్రైవేట్ హైస్కూల్‌ను శుక్రవారం జిల్లా సెక్టోరియల్ అధికారులు తనిఖీ చేపట్టారు. విద్యార్థుల అటెండెన్స్, అడ్మిషన్, రిజిస్టర్లను పరిశీలించారు. రిజిస్టర్లలో ఉన్న పేర్లు యూడైస్‌లో నమోదు చేయాలని జిల్లా సెక్టోరియల్ అధికారులు సంతోష్, పూర్ణచందర్‌లు స్కూల్ నిర్వాహకులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఐఎస్ ప్రభాకర్, సీఆర్‌పీ బి.వెంకన్న పాల్గొన్నారు.

రోస్టర్ విధానంతో మహిళలకు అన్యాయం



గార్ల: ఉద్యోగ నియామకాల్లో మహిళా రోస్టర్ విధానాన్ని రద్దు చేయడం ప్రభుత్వానికి తగదని బీజేపీ జిల్లా మహిళా నాయకురాలు జి.నాగమణి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆమె మాట్లాడారు. ఎన్నికల ముందు మహిళలకు న్యాయం చేస్తామని, మహిళా సాధికారిత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కానీ ప్రభుత్వం ఉద్యోగ నియామకాల్లో హారిజాంటల్ విధానం అమలును అనుమతిస్తూ ప్రభుత్వం జీఓ విడుదల చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. వెనక్కి తీసుకొని ఉద్యోగాల్లో పాత విధానాన్నే కొనసాగించాలని ఆమె కోరారు.

వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన

కేసముద్రం: మండలంలోని నర్సింహులగూడెం, తాళ్లపూసపల్లి గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై ప్రాథమిక, జెడ్పీహైస్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రమేష్, అధికారులు యాదగిరి, కనకయ్య పాల్గొన్నారు.

కురవి: మండలంలోని బలపాల శివారు లింగ్యాతండా గ్రామంలో ఓవర్‌హెడ్ ట్యాంక్ వద్ద మురుగు నీరు నిల్వ ఉన్న ప్రదేశంలో కాల్వలను శుక్రవారం గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది శుభ్రం చేశారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

దంతాలపల్లి: మండలంలోని దాట్ల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపిక అయినట్లు శుక్రవారం పాఠశాల హెచ్‌ఎం కృష్ణయ్య తెలిపాడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 2న జిల్లా కేంద్రంలో గల ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన క్రీడల్లో పాల్గొని ఎంపిక అయ్యారన్నారు. 12ఏళ్ల వయసు విభాగంలో విద్యార్థిని బయ్య ఉదయశ్రీ షాట్ పుట్‌లో ప్రథమ స్థానం, జటంగి త్రిష ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపాడు. ఈనెల 10, 11న భద్రాద్రి కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయుడు కంచర్ల ప్రభాకర్‌ను ఉపాధ్యాయ బృందం అభినందించారు.


విద్యార్థినులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

'కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్రం'

తొర్రూరు: కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. ఈనెల 16న దేశ వ్యాప్త కార్మిక సమ్మె నేపథ్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సమ్మె కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, లక్ష్మయ్య, సాయిలు, మధు, యాకయ్య, మహేష్, రాము పాల్గొన్నారు. సమ్మె నేపథ్యంలో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో సమ్మె నోటీసు అందించారు.

మహబూబాబాద్ రూరల్: ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పర్వత కోటేష్ పట్టణంలోని రాజా దాల్, శ్రీరామ, బాలాజీ రైస్ మిల్లులలో సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సురేష్, లింగన్న, రాజు, శంకర్, రాంబాబు, రామ్మూర్తి, ఉప్పలయ్య పాల్గొన్నారు.

నర్సింహులపేట: సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అలువాల వీరయ్య పిలుపు నిచ్చారు. వ్యవసాయ కార్మిక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మికులకు కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజయ్య, యాకయ్య, పూలమ్మ, పద్మ, మల్లికాంబ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

నెహ్రూసెంటర్: వైద్యశాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేయాలని సెకండ్ ఏఎన్‌ఎం యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జ్యోతి, అశ్విని డీఎంహెచ్‌ఓ డాక్టర్ అంబరీషకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈనెల 16వ తేదీన జరగనున్న దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

బలోపేతం చేయాలి

మహబూబాబాద్ అర్బన్: అంబేడ్కర్ యువజన సంఘం బలోపేతానికి నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిద్దెపాక ఎల్లయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ కళాశాలలో సంఘం కార్యవర్గ సమావేశానికి ఎల్లయ్య హాజరై అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సంజీవరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరన్న, సామెల్, ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, నరస్సయ్య, వెంకటేశ్వర్లు, వెంకన్న పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

గార్ల: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ ఈరునాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గోపాలపురం హైస్కూల్‌లో జరిగిన కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో టీటీఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు శివనాయక్, శ్రీను, భాస్కర్‌నాయక్, ఈరునాయక్ పాల్గొన్నారు.

11, 12 తేదీల్లో విద్యా, వైజ్ఞానిక మహాసభలు



గూడూరు: విద్యారంగ, సమాజిక సమకాలిన పరిస్థితుల అవగాహన కోసం ఈనెల 11, 12వ తేదీల్లో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగు రాష్ట్ర ద్వితీయ విద్యా, విజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి మహబూబ్ అలీ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం సభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, జగ్గయ్య, మమత, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ..

మహబూబాబాద్ అర్బన్: ఈనెల 11, 12 తేదీల్లో ఖమ్మం జిల్లాలో టీపీటీఎఫ్ రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభల ప్రచారంలో భాగంగా జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు.